ఆకాశవాణి : : హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 22.04.2024 సమయం: 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్ర ప్రభుత్వం తుమ్మడి హట్టి ప్రాజెక్టు నిర్మించి, లక్ష ఎకరాలకు సాగు నీరందిస్తుందని టి.పి.సి.సి అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.
2. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధిస్తుందని బిజెపి సీనియర్ నేత, కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ విశ్వాసం వ్యక్తం చేశారు.
3. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసు ఆరోపణలపై సిబిఐ అరెస్టు చేసిన బి.ఆర్. ఎస్, ఎమ్.ఎల్.సి కవిత బెయిల్ పిటీషన్ పై తీర్పును ఢిల్లీ రౌస్ ఎవిన్యూ కోర్టు రిజర్వ్ చేసింది.
4. రానున్న లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓటు వేయరాదో ప్రజలవద్ద వంద కారణాలున్నాయని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు.

REVANTH

రాష్ట్ర ప్రభుత్వం తుమ్మిడి హట్టి ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టి లక్ష ఎకరాలకు సాగు నీరు అందించడం జరుగుతుందని టిపిసిసి అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఈ ప్రాజెక్టు కోసం 18 వంద ఎకరాల భూమి సేకరణ కోసం మహారాష్ట్రలో రైతులను ఒప్పించనున్నట్లు చెప్పారు. మహారాష్ట్రలో రైతులకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లిస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ ప్రాజెక్టుకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పేరు పెట్టడం జరుగుతుందని రేవంత్ రెడ్డి ఈరోజు అదిలాబాద్ లో ఎన్నికల ప్రచార సభలో వెల్లడించారు. కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణ నామినేషన్ పత్రాలు దాఖలు కార్యక్రమానికి రేవంత్ రెడ్డి హాజరై, అనంతరం బహిరంగ సభలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టాక, కుంతి ప్రాజెక్టు కార్యకలాపాలు ప్రారంభించడానికి, కడియం ప్రాజెక్టు మరమ్మత్తులకు చర్యలు చేపట్టినట్టు తెలిపారు. అదిలాబాద్ లో ఒక విశ్వవిద్యాలయం నెలకొల్పుతామని కూడా ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

PTC ADB

ADD REVANTH

అనంతరం, నిజామాబాద్ లో నిర్వహించిన జన జాతర సభలో మాట్లాడుతూ, మూతపడిన చక్కెర కర్మాగారం తెరిచేందుకు విధి విధానాల కోసం IT మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం నియమించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. సెప్టెంబర్ 17లోగా చక్కెర కర్మాగారం తెరిపించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. నిజామాబాద్ పార్లమెంటరి నియోజిక అభ్యర్థి జీవన్ రెడ్డి ని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రజల కు పరిచయం చేసారు.

ఎస్.డి.పి

KONDA

తెలంగాణా బిజెపి చేవెళ్ళ లోక్ సభ అభ్యర్థిగా కొండా విశ్వేశ్వర రెడ్డి ఈరోజు నామినేషన్ దాఖలు చేశారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్ర నగర్ లో ఎమ్.ఆర్.ఓ కార్యాలయంలో విశ్వేశ్వర రెడ్డి నామినేషన్ దాఖలు చేస్తున్నప్పుడు ఆయన వెంట బిజెపి సీనియర్ నేత, కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్, ఆ పార్టీ జాతీయ ఓబిసి మోర్చా అధ్యక్షుడు, ఎంపీ డాక్టర్ లక్ష్మణ్, మరో నేత రాణీ రుద్రమ దేవి తదితరులు వున్నారు. ఈ సందర్భంగా పీయూష్ గోయల్ మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్రమోది నాయకత్వం పట్ల విశ్వాసం వ్యక్తం చేశారు.

PTC RR

కిరణ్ రిజిజు

బిజెపి సీనియర్ నేత, కేంద్ర న్యాయ, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కిరణ్ రిజిజు మహబూబాబాద్ లోక్ సభ  బీజేపీ అభ్యర్థి ప్రొఫెసర్. సీతారాం నాయక్ గెలుపు కోసం ఎన్నికల ప్రచారం చేశారు. మహబూబాబాద్ ప్రాంతంలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు నెలకొల్పి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని కలెక్టర్ కార్యాలయం లో బీజేపీ అభ్యర్థి ప్రొఫెసర్ సీతారాం నాయక్ నామినేషన్ ను దాఖలు చేశారు. అనంతరం జరిగిన రోడ్ షో లో మంత్రి కిరణ్ రిజిజు, ప్రొఫెసర్ సీతారామ్ నాయక్ తో కలిసి పాల్గొన్నారు.

పిటిసి మహబూబాబాద్

KAVITHA

ఢిల్లీ మద్యం విధానం కుంభకోణం కేసులో కేంద్ర నేర పరిశోధన బ్యూరో - సిబిఐ బి.ఆర్.ఎస్ ఎమ్.ఎల్.సి కె.కవితపై దాఖలు చేసిన కేసుకు సంబంధించిన బెయిల్ పిటీషన్ పై రౌస్ ఎవెన్యూ కోర్టు తన తీర్పును రిజర్వ్ చేసింది. వచ్చే నెల 2వ తేదీన తీర్పు వెలువరిస్తుంది. ఈకేసులో కీలకమైన  నిందితురాలు కవితకు బెయిల్ మంజూరు చేస్తే ఆమెపై ప్రస్తుతం నడుస్తున్న దర్యాప్తుకు విఘాతం కలగవచ్చునని సి.బి.ఐ తరఫు ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు విన్నవించారు.  ఈ ఈ కేసు వాదోపవాదాలు ముగిశాక, ధర్మాసనం తమ తీర్పును వచ్చే నెల 2వ తేదీకి వాయిదా వేసింది. కవిత ప్రస్తుతం ఢిల్లీలోని తీహార్ జైల్లో జ్యుడిషియల్ కస్టడీలో వున్నారు.

DESK

2024 లోక్ సభ ఎన్నికలు- వరంగల్:

Intro: 2024 లోక్ సభ ఎన్నికల ధారావాహికలో ఇప్పుడు వరంగల్ SC నియోజక వర్గం గురించి ప్రత్యేక కథనాన్ని విందాము. వరంగల్ నియోజక వర్గం ప్రస్తుతం నాలుగు జిల్లాల్లో విస్తరించి ఉంది. హన్మకొండ జిల్లాలోని వరంగల్ పశ్చిమ, పరకాల శాసనసభ స్థానాలు; వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట, వరంగల్ తూర్పు తోపాటూ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని భూపాలపల్లి; జనగామ జిల్లాలోని పాలకుర్తి, స్టేషన్ ఘనపూర్ సెగ్మెంట్లు దీని పరిధిలో ఉన్నాయి. దీనిపై మా విలేకరి వీణా వాణి అందిస్తున్న ఒక నివేదిక:

వాయిస్ కాస్ట్ : చారిత్రకంగా, రాజకీయంగా,  వ్యవసాయ-వాణిజ్య పరంగా రాష్ట్రంలో ప్రాధాన్యత ఉన్న వరంగల్ SC రిజర్వ్డ్ స్థానాన్ని కైవసం చేసుకోటానికి మూడు ప్రధాన పార్టీల అభ్యర్థులూ తీవ్రంగా కృషి చేస్తున్నారు. కొద్ది రోజుల క్రితం వరకు వీరంతా ఒకే పార్టీలో ఉండటంతో ఈ

ఎన్నిక అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది.  BRS లో ఉండి ఇటీవల కాంగ్రెస్ లో చేరిన కడియం శ్రీహరి కుమార్తె కడియం కావ్యను ఆ పార్టీ బరిలోకి దింపగా,  BRS నుంచి BJPకి వచ్చి చేరిన ఆరూరి రమేశ్ కు ఆ పార్టీ టికెట్టు ఇచ్చింది. ఇక ఉద్యమకారుడు, హన్మకొండ జెడ్పీ చైర్మన్ మారేపల్లి సుధీర్ కుమార్ ను BRS ఎన్నికల బరిలోకి దింపింది. వరంగల్ లోక్ సభ స్థానం పరిధిలోని 7 శాసనసభ స్థానాలలో ఆరింటిని ఇటీవలి ఎన్నికల్లో కాంగ్రెసు గెలుచుకుంది. BRS కేవలం స్టేషన్ ఘనపూర్ తో సరిపెట్టుకోగా BJP ఒక్క స్థానాన్నీ గెలవలేకపోయింది. అగ్రశ్రేణి నాయకులు క్షేత్ర స్థాయి ప్రచారంపై దృష్టి పెట్టడంతో వరంగల్ త్రిముఖ పోటీ ఆసక్తికరం అయింది.

PTC, warangal Veena vani

RESULTS

విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, ఇంటర్ బోర్డు కార్యదర్శి శ్రుతి ఓఝా ఎల్లుండి ఇంటర్మీడియెట్ ఫలితాలను ప్రకటిస్తారు. ఈ ఫలితాలను ఇంటర్మీడియెట్ వెబ్ సైట్ లో కూడా వుంచుతారు.

PN

HOLIDAYS

రాష్ట్రంలో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు బడి పిల్లలకు ఎల్లుండి నుంచి 50 రోజుల పాటు వేసవి సెలవులు ప్రకటించారు. పాఠశాలలు తిరిగి జూన్ 12న ప్రారంభమవుతాయి. ఈ సెలవుల కాలంలో విద్యాశాఖ ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల మౌలిక సదుపాయాలను మెరుగుపర్చేందుకు కృషి చేస్తుంది.

PN

HARISH

రానున్న లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓటు వేయరాదో దానికి సంబంధించి ప్రజల వద్ద వంద కారణాలున్నాయని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. సంగారెడ్డి అసెంబ్లీ సెగ్మెంట్ లో ఈరోజు బి.ఆర్.ఎస్ పార్టీ కీలక నేతల సమావేశంలో హరీష్ రావు మాట్లాడుతూ... ఎన్నికల వాగ్దానాలను నిలబెట్టుకోలేని కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓటు వేయరాదని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యుత్ కోతలు, రైతులకు కష్టాలు తీసుకొచ్చిందని ఆయన ఆరోపించారు.

PN

THUNDERSTORM

రాష్ట్రంలో అదిలాబాద్, కొమరం భీమ్ అసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో వచ్చే 24 గంటల్లో ఈదురు గాలులతో కూడిన తేలికపాటి వర్షాలు కురియవచ్చునని వాతావరణ శాఖ తెలిపింది. ఇవే జిల్లాల్లో రేపు, ఎల్లుండి ఇదే పరిస్థితి వుండవచ్చు. వచ్చే ఐదు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు పెరగవచ్చు. గత 24 గంటల్లో రాష్ట్రంలో ఒకటి, రెండు చోట్ల వర్షం కురిసింది. గరిష్ఠ ఉష్ణోగ్రత నిన్న భద్రాచలంలో 42.2 గా నమోదైంది.

PN

ధరిత్రి దినోత్సవం

సమస్త ప్రాణకోటికి ఆధారమైన భూమిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ప్రపంచ ధరిత్రి దినోత్సవాన్ని  ఈ రోజు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ

ప్లాస్టిక్ తో పాటు పర్యావరణానికి పెనుముప్పును కలిగించే అనర్ధాలను నియంత్రించినప్పుడే ధరిత్రి బాగుంటుందన్నారు. తడి పొడి చెత్తను వేరు చేసి పారిశుద్ధ్య కార్మికులకు అందించాలని సూచించారు.

పిటిసి హన్మకొండ

WORLD EARTH DAY

ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా నెహ్రూ జంతు ప్రదర్శన శాల నిన్న మట్టి కుండల తయారీ శిబిరం నిర్వహించింది. వన్యప్రాణి విజ్ఞాన కార్యక్రమంలో భాగంగా ప్రఖ్యాత కళాకారుడు పెంటయ్య, ఆయన బృందం ఈ శిబిరం నిర్వహించారు. వివిధ వయసులకు చెందిన స్త్రీ పురుషులు 500 మందికి పైగా ఈ శిబిరంలో పాల్గొని, మట్టి కుండల తయారీ పద్ధతి నేర్చుకున్నారు. జీవవైవిధ్యంలో మట్టిలో కలిసిపోయే వస్తువుల ప్రాముఖ్యత గురించి ఈ సందర్భంగా అతిథులకు వివరించారు. డైరెక్టర్ ఎఫ్.ఏ.సి, నెహ్రూ జంతు ప్రదర్శన శాల క్యూరేటర్ సునీల్ ఎస్ హీరేమట్ తదితరులు ప్రపంచ ధరిత్రి దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

PN

KHAMMAM

వేసవి సెలవులు ముగిసేలోగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల పథకం ద్వారా ఎన్నికైన అన్ని పాఠశాలల్లో మరమ్మతు పనులు పూర్తి చేయాలని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అధికారులను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు పనులు చేయించే విధానంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 643 పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మంజూరు అయిన పనులు

అన్నిటినీ రేపటి నుంచి ప్రారంభించి, మే నెలాఖరుకల్లా పూర్తి చేయడానికి సంబంధించిన ప్రణాళికలను సమర్పించాలని ఆదేశించారు.

పిటిసి ఖమ్మం

ఆదర్శ పాఠశాలలు

అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టే పనులు నాణ్యతగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. హనుమకొండ జిల్లా కాజీపేట మండల పరిధిలోని కాజీపేట మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించారు.

పిటిసి హన్మకొండ

TRAFFIC

రేపు హనుమాన్ జయంతి శోభాయాత్ర సందర్భంగా హైదరాబాద్ పోలీసులు ప్రజలకు సూచన చేశారు. ఉదయం పదకొండున్నరకు గౌలిగూడా రామ్ మందిర్ నుంచి ప్రారంభమయ్యే ఈ శోభాయాత్ర – రాత్రికి సికింద్రాబాద్, తాడ్ బండ్ లోని హనుమాన్ మందిరం వద్ద ముగుస్తుంది. గౌలీగూడా, పుత్లీబౌలి క్రాస్ రోడ్, రామ్ కోటి, చిక్కడపల్లి, ఆర్.టి.సి క్రాస్ రోడ్, కవాడీ గూడా, ఉజ్జయినీ మహంకాళి మందిర్, ప్యారడైజ్ జంక్షన్, ఇపీరియల్ గార్డెన్ మీదుగా ఈ యాత్ర తాడ్ బండ్ చేరుకుంటుంది. మరొక శోభాయాత్ర కర్మాన్ ఘాట్ హనుమాన్ మందిర్ నుంచి ప్రారంభమై, చంపాపేట్ క్రాస్ రోడ్, సైదాబాద్ కాలనీ రోడ్, దిల్ షుఖ్ నగర్, ముసారామ్ బాగ్ జంక్షన్, నల్గొండ క్రాస్ రోడ్స్, ఛాదర్ ఘాట్ మీదుగా కోటి వద్ద ప్రధాన శోభాయాత్రలో కలుస్తుంది. ఈ సందర్భంగా పోలీసులు వాహనాల దారి మళ్లించారు. PN